క్లుప్తంగా

జేఎన్‌టీయూ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా సతీష్‌రెడ్డి



గండేపల్లి: మండలంలోని సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలల వైస్ చైర్మన్ ఎన్. సతీష్‌రెడ్డికి కాకినాడ జేఎన్‌టీయూ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ పదవి లభించినట్టు ఆదిత్య కళాశాలల యాజమాన్యం శనివారం ఓ ప్రకటనలో తెలిపింది. ఏపీ ఉన్నత విద్యాశాఖ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఆయన మూడు సంవత్సరాల పాటు ఈ పదవిలో కొనసాగుతారన్నారు. ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ యూనివర్సిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. జేఎన్‌టీయూ ఉన్నతాధికారులు, ఆదిత్య గ్రూపు ఆఫ్ ఇంజినీరింగ్, ఫార్మసీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఎం.శ్రీనివాసరెడ్డి, డోలా సంజయ్, రమేష్ ఆదిరెడ్డి, కె.రవిశంకర్, సతీష్, తదితర సిబ్బంది సతీష్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

కారు ఢీకొని ఇద్దరికి గాయాలు

గండేపల్లి: జాతీయ రహదారిపై కారు ఢీకొని ఇద్దరికి గాయాలైనట్టు గండేపల్లి పోలీసులు శనివారం తెలిపారు. వివరాల్లోకి వెళితే... మండలంలోని మురారి గ్రామానికి చెందిన గంటా దుర్గారావు, అత్రు బుల్లిదొర మోటారు సైకిల్‌పై గండేపల్లి వైపు వస్తుండగా విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలోకి వచ్చే సరికి వాడపల్లి వేంకటేశ్వరస్వామి దర్శనానికి వెళ్లి వస్తున్న విశాఖకు చెందిన కారు వీరిని ఢీకొని రోడ్డు పక్కనే నిలిపి ఉన్న ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గాయపడిన దుర్గారావు, బుల్లిదొరలను చికిత్స నిమిత్తం రాజానగరం జీఎస్ఎల్ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న రోడ్ సేఫ్టీ వాహన సిబ్బంది హెచ్‌సీ అప్పారావు, స్వామి స్థానికులు తక్షణ సహాయక చర్యలు చేపట్టి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

జోరుగా పింఛన్ల పంపిణీ



ఏలేశ్వరంలో లబ్ధిదారులకు పింఛన్లు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ఏలేశ్వరం: నియోజకవర్గవ్యాప్తంగా శనివారం రెండోరోజూ సామాజిక పింఛన్ల పంపిణీ జోరుగా సాగింది. ఏలేశ్వరం మండలంలో 90 శాతం మందికి పింఛన్ల పంపిణీ చేసినట్టు అధికారులు తెలిపారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 25 వేలకు పైగా వృద్ధాప్య, వితంతు, వికలాంగ పింఛన్లు అందజేస్తున్నారు. ఏలేశ్వరం పట్టణంలో వైఎస్సార్ సీపీ నాయకులు శిడగం వెంకటేశ్వరరావు, అలమండ చలమయ్య, మసిరపు నాగేశ్వరరావు లబ్ధిదారులకు నూతన పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వాగు బలరామ్, బోద చిరంజీరావు, కడింశెట్టి వాసు, ఇంజరపు బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

జగ్గంపేట: చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందినట్టు స్థానిక పోలీసు హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ శనివారం తెలిపారు. వివరాల్లోకి వెళితే... జగ్గంపేటకు చెందిన అండమాని చిన పైడిరాజు (30) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల మద్యం అధికంగా తాగడంతో భార్య వీరదుర్గాదేవి అలిగింది. దీంతో మనస్తాపం చెంది గత నెల 29న చెదల మందు తాగాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. మృతుడి భార్య వీరదుర్గాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు హెచ్‌సీ తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

వంగవీటి రంగా విగ్రహావిష్కరణ



చింతలూరులో రంగా విగ్రహాన్ని ఆవిష్కరించిన నాయకులు

ప్రత్తిపాడు రూరల్: మండలంలోని చింతలూరులో శనివారం వంగవీటి మోహనరంగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాపు నేత చెన్నుపాటి శ్రీను మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా కులమతాలు, రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవలందించారన్నారు. ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భీమవరం బాబ్జి, పోటీ నాని, మంతి నాయుడు, కొప్పన విజయ నాయుడు, చక్రి, సాయి తదితరులు పాల్గొన్నారు.



తునిలో రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



ఎస్.అన్నవరంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



తొండంగిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



ఏలేశ్వరంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు

జనం మదిలో రాజన్న పదిలం

- వాడవాడలా వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి
- మహానేతకు ఘన నివాళులు
- గ్రామాల్లో జోరుగా సేవాకార్యక్రమాలు



శంఖవరంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్



జగ్గంపేట సీహెచ్‌సీకి ఫ్యాన్లు అందజేస్తున్న ఒమ్మి రఘురాం

తుని: సంక్షేమ పథకాల ఆద్యుడు, దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని శనివారం తుని, ప్రత్తిపాడు, జగ్గంపేట నియోజకవర్గాల్లోని వాడవాడలా నిర్వహించారు. గ్రామాల్లోని రాజశేఖరరెడ్డి విగ్రహాలకు ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామాల్లో జోరుగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తుని పట్టణం శ్రీరామా థియేటర్ సెంటర్లో రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైఎస్సార్ సీపీ యువజన విభాగం అధ్యక్షుడు ఏలూరి బాలు, పట్టణ శాఖ అధ్యక్షుడు రేలంగి రమణాగౌడ్, గాంధీసత్రం చైర్మన్ అనిశెట్టి సూర్యచక్రరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజల సంక్షేమం కోసం ఎనలేని సేవలు అందించిన మహానేత రాజన్నను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. తుని ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళలకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గంటా చక్రరావు, తుని ఎంపీపీ బొప్పన రాము, మున్సిపల్ వైస్ చైర్మన్ పాముర్తి మహేష్, బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ కలిదిండి సత్యనారాయణరాజు, జెడ్‌ఆర్‌యూసీసీ సభ్యుడు బోడపాటి శ్రీను, జిల్లా వక్ఫ్‌బోర్డు వైస్ చైర్మన్ షేక్ ఖ్వాజా, తాండవ సుగర్స్ మాజీ చైర్మన్ నాగం దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆశయ సాధనే లక్ష్యం

శంఖవరం: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయ సాధనే లక్ష్యంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగుతోందని ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ అన్నారు. శంఖవరంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే పర్వత ప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ పర్వత రాజబాబు, సొసైటీ చైర్మన్ కొండమూరి చిట్టిబాబు, వైస్ చైర్మన్ చింతనీడి కుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమానికి చిరునామా వైఎస్సార్

ప్రత్తిపాడు రూరల్: సంక్షేమానికి చిరునామా వైఎస్ రాజశేఖరరెడ్డి అని ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ అన్నారు. మండలంలోని ఒమ్మంగిలో వైఎస్సార్ సీపీ జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ రామిశెట్టి చినబాబు, రామిశెట్టి బులి రామకృష్ణ ఆధ్వర్యంలో దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి నిర్వహించారు. గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో పేదలకు ఎమ్మెల్యే చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్వత ప్రసాద్ మాట్లాడుతూ వైఎస్సార్ రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేశారన్నారు. ఆయన పాలనలో అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కొప్పన గంగారావు, ఎంపీటీసీ సాదనాల అప్పారావు, గోపు వీరబాబు, కొప్పన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం: సంక్షేమ పథకాల ఆద్యుడు, దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని శనివారం నియోజకవర్గవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు స్థానిక నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏలేశ్వరంలో వైఎస్సార్ సీపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. పట్టణంలోని లింగంపర్తి రోడ్, నర్సీపట్నం రోడ్డు, పాత బస్టాండ్ సమీపంలోని వినాయకుని గుడి, యర్రవరం రోడ్డు, తదితర ప్రాంతాల్లో వైఎస్సార్ విగ్రహాలకు వైఎస్సార్ సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అలమండ సత్యవతి, శిడగం వెంకటేశ్వరరావు, అలమండ చలమయ్య, సామంతుల సూర్యకుమార్, జువ్విన వీర్రాజు, పైల విజయ్‌కుమార్, సుంకర రాంబాబు, కోరాడప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జగ్గంపేట: గ్రామంలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైఎస్సార్ సీపీ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒమ్మి రఘురాం ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. మల్లిసాలలో వైఎస్సార్ విగ్రహానికి తోట శ్రీరామ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కిర్లంపూడి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి వైస్ ఎంపీపీ బొడ్డేటి గణపతి, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు దోమాల గంగాధర్, చదలవాడ బాబీ, పెంటకోట నాగబాబు ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. పేదలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో శరకణం సంతోష్, సంఘున వెంకటేశ్వరరావు, యల్లపు శివ పాల్గొన్నారు.

గండేపల్లి: మండలంలోని మురారి గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ చలగళ్ల దొరబాబు ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. ఎన్టీ రాజాపురం, గండేపల్లి, తాళ్లూరు గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు స్థానిక నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో మురారి ఉప సర్పంచ్ జాస్తి వసంత్, దోనాదుల క్రిష్టారెడ్డి, జంగా పుల్లారెడ్డి, బోదా రామిరెడ్డి, తొండాపు జానకిరామారెడ్డి పాల్గొన్నారు.

కోటనందూరు: బిళ్లనందూరులో వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ లగుడు శ్రీనివాసు, సర్పంచ్ బొత్స మంగ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగన్నాథపురంలో సొసైటీ చైర్మన్ గొర్లి రామచంద్రరావు, కోటనందూరులో సర్పంచ్ గర్సింగు శివలక్ష్మి, అల్లిపూడిలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనరు చింతకాయల చినబాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. లోవదేవస్థానం చైర్మన్ గొర్లి అచ్చియ్యనాయుడు, సర్పంచ్ లెక్కల ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రౌతులపూడి: స్థానిక మార్కెట్ సెంటర్లో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జిగిరెడ్డి శ్రీను, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ వాసిరెడ్డి భాస్కరబాబు, డీసీసీబీ డైరెక్టర్ పులి మధు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక సీహెచ్‌సీలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

సీహెచ్‌సీకి ఫ్యాన్ల బహూకరణ

జగ్గంపేట: దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని శనివారం స్థానిక సీహెచ్‌సీకి వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒమ్మి రఘురాం ఫ్యాన్లు అందజేశారు. పలు చోట్ల ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ప్రత్తిపాడు సీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

ప్రత్తిపాడు: స్థానిక గ్రామ సచివాలయం వద్ద వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్, సర్పంచ్ గుడాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సీంద్రపు భాస్కరరావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు రెడ్నం వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శేరు కృష్ణ, సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ఏడిద రెడ్డినాయుడు, పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ఆకుల వీరబాబు పాల్గొన్నారు. కాగా జెడ్పీటీసీ బెహరా రాజరాజేశ్వరి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. స్థానిక జాతీయ రహదారిపై గల శ్రీశారదా వయోవృద్ధ నిలయంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బెహరా దొరబాబు, గ్రామ ఉప సర్పంచ్ మదినే నూకరాజు, నాయీ బ్రాహ్మణ సంఘ నాయకుడు నల్లమిల్లి నానాజీ పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు వైఎస్సార్

తొండంగి: దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, వైస్ ఎంపీపీ నాగం గంగబాబు అన్నారు. తొండంగి, కొత్తపాకలు గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు శనివారం ఆయన పార్టీనాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రిగా ఆయన సేవలను కొనియాడారు. పెరుమాళ్లపురంలో బద్ది అప్పలరాజు ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గాబు రాజు, పార్టీ నాయకులు అంగుళూరి సుశీల, ఎంపీటీసీ శివకోటి ప్రకాష్, కొత్తపాకలు సర్పంచ్ అంగుళూరి సుధాకర్, ఉపసర్పంచ్ గోసల కిషోర్ పాల్గొన్నారు.

గోకవరం: మండలవ్యాప్తంగా శనివారం మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి నిర్వహించారు. స్థానిక పాతబస్టాండ్‌లో వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ సుంకర శ్రీవల్లి, వీరబాబు దంపతుల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలోని యాచకులు, పేదలకు బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అలాగే గోకవరం ప్రభుత్వాస్పత్రిలో గర్భిణులకు రొట్టెలు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దాసరి శ్రీరంగ, సచివాలయ మండల కన్వీనర్ దాసరి రమేష్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, ఎస్సీ సెల్ జోన్ ఇన్‌చార్జి గుల్లా ఏడుకొండలు, ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కర్రి సూరారెడ్డి, నాయకులు సుంకర వెంకటరమణ, దాసరి చినబాబు పాల్గొన్నారు. గోకవరం ఊరకాలువ వద్ద వైఎస్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, సచివాలయ మండల కన్వీనర్ దాసరి రమేష్, కర్రి సూరారెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అన్నవరం: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మహానేత రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి సర్పంచ్ శెట్టిబత్తుల కుమార్ రాజా, వైస్ ఎంపీపీ ధారా వేంకటరమణ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపసర్పంచ్ బొబ్బిలి వెంకన్నబాబు, పార్టీ నాయకులు కొండపల్లి అప్పారావు, వీర్ల సూరిబాబు, బండారు ముత్యాలరావు, రాజాల చిట్టిబాబు, అల్లాడ సూరిబాబు పాల్గొన్నారు.

మహానేతకు జోహార్లు

తుని రూరల్: దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తుని మండల జేసీఎస్ ఇన్‌చార్జ్ సకురు నాగేంద్ర నెహ్రూ అన్నారు. ఎస్.అన్నవరంలో వైఎస్సార్ విగ్రహానికి శనివారం ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. వల్లూరు, హంసవరం, హెచ్.కొత్తూరు, టి.తిమ్మాపురం, తేటగుంట, చేపూరు, ఎస్.సూరవరం, తాళ్లూరు, జిల్లేడుపాడు, కే.ఓ.మల్లవరం, డి.పోలవరం తదితర గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు స్థానిక నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీలు పోడిశెట్టి సత్యనాగేశ్వరావు, చిటికెల సత్యవతి, ఆత్మ చైర్మన్ పోద్రాజు రాంబాబురాజు, అన్నవరం దేవస్థానం ధర్మకర్త పేరూరి బద్రినారాయణ తదితరులు పాల్గొన్నారు.



అన్నవరంలో రాజశేఖరరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



మురారిలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ, తదితరులు



గోకవరంలో పేదలకు బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ శ్రీవల్లి, వీరబాబు దంపతులు



బిళ్లనందూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ శ్రీనివాసు



రౌతులపూడిలో మహానేత వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

పౌష్టికాహారం సక్రమంగా అందించాలి

- జిల్లా ఐసీడీఎస్ పీడీ ప్రవీణ



శృంగవృక్షం అంగన్‌వాడీ సెంటర్‌లో రికార్డులను తనిఖీ చేస్తున్న ఐసీడీఎస్ పీడీ ప్రవీణ

తొండంగి: వైఎస్సార్ సంపూర్ణపోషణలో భాగంగా గర్భిణులు, బాలింతలకు సకాలంలో పౌష్టికాహారం అందించాలని జిల్లా ఐసీడీఎస్ పీడీ కొండ ప్రవీణ అంగన్‌వాడీ సిబ్బందికి సూచించారు. మండలంలోని శృంగవృక్షం-4 అంగన్‌వాడీ సెంటర్‌ను శనివారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో పిల్లలు సంఖ్య, స్టాకు నిల్వ, ఇతర రికార్డులు పరిశీలించారు. రేషన్ నిల్వ ఉండిపోవడంపై అంసతృప్తి వ్యక్తం చేశారు. గర్భిణులు, బాలింతలకు ప్రతినెలా 1న రేషన్ అందించాలన్నారు. పంపిణీలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 1986 అంగన్‌వాడీ సెంటర్లు ఉన్నాయన్నారు. వీటి ద్వారా 22 వేల మంది గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణపోషణ అందుతుందన్నారు. నాడు-నేడులో 98 కొత్త అంగన్‌వాడీ భవనాలు మంజూరయ్యాయని తెలిపారు. ఒక్కో భవనానికి రూ.13.5 లక్షలు చొప్పున దాదాపుగా రూ.130 కోట్లు విడతల వారీగా విడుదలయ్యాయన్నారు. తొండంగి మండలానికి 15 భవనాలు మంజూరయ్యాయని, నిర్మాణాలు సత్తనడకన సాగుతున్నాయన్నారు. త్వరితగతిన భవన నిర్మాణాలు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఆమె వెంట ఐసీడీఎస్ సూపర్ వైజర్ వాసంశెట్టి విష్ణుకుమారి, ఇతర సిబ్బంది ఉన్నారు.

రాజారామ్ మృతి పార్టీకి తీరని లోటు



ప్రత్తిపాడులో రాజారామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న లిబరేషన్ శ్రేణులు

ప్రత్తిపాడు: సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ నేత రాజారామ్ మృతి పార్టీకి తీరని లోటని లిబరేషన్ కేంద్ర కమిటీ సభ్యుడు బుగత బంగార్రాజు అన్నారు. స్థానిక లిబరేషన్ పార్టీ కార్యాలయంలో శనివారం సాయంత్రం రాజారామ్ సంతాప సభ నిర్వహించారు. తొలుత రాజారామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ ఇండియన్ పీపుల్స్ ఫ్రంట్ (ఐపీఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించిన రాజారామ్ దేశం నలుమూలలా పర్యటించారన్నారు. రాష్ట్రంలోని కాకినాడ, గుంటూరు, విజయవాడల్లో జరిగిన బహిరంగ సభల్లో పాల్గొన్న రాజారామ్ శుక్రవారం రాత్రి పాట్నాలో గుండెపోటుతో మరణించడంపై విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జునరావు, జిల్లా కమిటీ నాయకులు మానుకొండ లచ్చబాబు, కె.జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

శృంగార వల్లభుని ఆలయానికి పోటెత్తిన భక్తులు

పెద్దాపురం: మండలంలోని శృంగార వల్లభుని ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. శ్రావణమాసం మూడో శనివారం కావడంతో ఈ వారం వేల సంఖ్యలో స్వామి దర్శనానికి భక్తులు బారులు తీరారు. ఆలయ చైర్మన్ కర్రి వెంకట జగదీశ్వరరావు, ఈఓ పులి నారాయణమూర్తి ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బందుల తలెత్తకుండా చర్యలు చేపట్టారు. టిక్కెట్లు, అన్నదానం ,కేశఖండన ద్వారా రూ. 2,58,570 ఆదాయం సమకూరినట్లు ఈఓ నారాయణమూర్తి తెలిపారు.

ఘనంగా సత్యదేవుని ప్రాకారసేవ



సత్యదేవుడు, అమ్మవారిని తిరుచ్చి వాహనం మీద ఊరేగిస్తున్న భక్తులు

అన్నవరం: రత్నగిరిపై సత్యదేవుని ప్రాకారసేవ శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 10 గంటలకు సత్యదేవుడు, అమ్మవార్ల ఉత్సవమూర్తులను తిరుచ్చి వాహనం మీద ప్రతిష్ఠించి తూర్పు రాజగోపురం వద్దకు తీసుకువచ్చారు. అక్కడ స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి వేదమంత్రాలు, బాజాభజంత్రీల నడుమ ఆలయ ప్రాకారంలో మూడు సార్లు ఊరేగించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను ఊరేగింపుగా ప్రధానాలయానికి చేర్చారు.

మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

ప్రత్తిపాడు: బెల్ట్ షాపుపై దాడి చేసి అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని ప్రత్తిపాడు పోలీసులు శనివారం అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని ఒమ్మంగిలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు పోలీసులు దాడి చేశారు. బెల్ట్ షాపు నిర్వహిస్తున్న కోలా గంగాధర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి 15 మద్యం (180 ఎంఎల్) సీసాలు, నాలుగు బీరు సీసాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని స్థానిక కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి 11 రోజులు రిమాండ్ విధించడంతో స్థానిక సబ్ జైలుకు తరలించారు. ప్రత్తిపాడు ఎస్సై ఎం.పవన్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులకు జీ-20 సదస్సుపై అవగాహన



జీ-20 యువ మంథన్ కార్యక్రమంలో దేశాధినేతలుగా పాల్గొన్న విద్యార్థులు

తుని రూరల్: జీవన విధానం పర్యావరణహితం కావాలని ఏపీఎన్‌జీసీ క్లస్టర్ కో ఆర్డినేటర్ చందక కిరణ్‌కుమారి అన్నారు. కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ, ఏపీ ఎన్‌జీసీ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని తాళ్లూరు ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలలో యువ మంతన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 6 నుంచి 10 వరకు ఢిల్లీలో జరగనున్న జీ-20 సదస్సుపై విద్యార్థులకు అవగాహన, చైతన్య పర్చేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు క్లస్టర్ కోఆర్డినేటర్ కిరణ్‌కుమారి చెప్పారు. 20 దేశాలకు చెందిన జెండాలతో 20 మంది విద్యార్థులను ఆయా దేశాధినేతలుగా పెట్టి ఆయా దేశాలు ఎదుర్కొంటున్న పర్యావరణ సమస్యలు, పరిష్కారాలపై మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ అందరి తక్షణ కర్తవ్యంగా పేర్కొన్నారు. ఎంఈఓ పి.గీతాదేవి, ఎంఈఓ-2 రామకృష్ణ, హెచ్‌ఎం జోషిపాల్, జిల్లా కోఆర్డినేటర్ కేవీకే మహేశ్వరరావు, డివిజనల్ కోఆర్డినేటర్ కె.శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వి.కొత్తూరులో పొలంబడి



పొలంబడిలో రైతులు, వీఏఏలకు సూచలిస్తున్న ఏఓ అశోక్ కుమార్

తుని రూరల్: ఖరీఫ్ వరిసాగులో సుడోమోనస్ మందుతో ఆకు ఎండు తెగులును సమర్థవంతంగా నివారించుకోవచ్చని మండల వ్యవసాయాధికారి బి.అశోక్‌కుమార్ సూచించారు. మండలంలోని వి.కొత్తూరు రైతు భరోసా కేంద్రంలో శనివారం వైఎస్సార్ పొలంబడి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ అశోక్‌కుమార్ మాట్లాడుతూ నాణ్యతగల నారుతో నాట్లు వేసుకోవాలన్నారు. ప్రస్తుత వాతావరణంలో ఆకుఎండు తెగులు సోకే ప్రమాదం ఉందన్నారు. రైతులు సకాలంలో ఎండి తెగులును గుర్తించి నివారించుకోవాలన్నారు. 50 శాతం రాయితీపై రైతులకు సుడోమోనస్ మందును పంపిణీ చేశారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



తునిలో పౌష్టికాహారంపై అవగాహన ర్యాలీ చేస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

తుని: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీలలిత అన్నారు. పౌష్టికాహార వారోత్సవాల్లో భాగంగా శనివారం పట్టణంలోని 21, 24 అంగన్వాడీ కేంద్రాల పరిధిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ శ్రీలలిత మాట్లాడుతూ గర్భిణీలు మంచి ఆహారపు అలవాట్లు పాటించడం, సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా నవజాత శిశువులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలుండే ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ నిహారిక, సూపర్‌వైజర్ సరస్వతి, అంగన్వాడీ వర్కర్లు దేవి, మణిరాజ్, కుమారి, లక్ష్మీబాయి, ఏఎన్‌ఎం సిరి తదితరులు పాల్గొన్నారు.